RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 265 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శనివారం 25 మే 2024

# కౌంటింగ్ కేంద్రాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్

## - ఈవో ముకేశ్




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:
జూన్ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల అధికారులను సీఈఓ ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు.

స్ట్రాంగ్ రూమ్ల నుంచి కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎం లను తరలించడానికి ఒకవైపు, అభ్యర్థులు, ఏజెంట్లకు మరోవైపు మార్గం ఉండాలని సూచించారు. ఆ కేంద్రాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్తో కంప్యూటర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

వేగంగా డేటా ఎంట్రీ చేసేందుకు నిపుణులైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు.

# మాచర్లకు వెళ్లొద్దు..

## పిన్నెల్లికి కోర్టు ఆంక్షలు..




పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఏపీ హైకోర్టు ఆంక్షలు విధించింది. మాచర్లకు వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేసింది. లోక్ సభ నియోజకవర్గ కేంద్రంలోనే జూన్ 6వ తేదీ వరకు ఉండాలని ఆదేశించింది. కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేందుకు మాత్రమే పిన్నెల్లికి అనుమతి ఇచ్చింది హైకోర్టు. కేసు విషయంపై మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. అటు పిన్నెల్లి కదలికలపై నిఘా పెట్టాలని సీఈవో, పోలీసు అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# టిడిపి అధ్యక్ష బాధ్యతలు నారా లోకేష్ ఇవ్వాలి.!



2లో

# ఉద్యోగస్తులు ఓటు వేసారా..? వేటు వేసారా..?

**ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:**
ఏపీలో సుమారు 4.75 లక్షల రెగ్యులర్ ఉద్యోగులు, 3.75 లక్షల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, వీరు కాక లక్ష పైచిలుకు అంగన్వాడీ ఉద్యోగులు, హెూమ్ గార్డ్స్ తదితరులు మొత్తం 10 లక్షలపైన ప్రభుత్వములో పని చేస్తున్నారు. వాలంటీర్స్ ఇందులో కలుపలేదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వ యంత్రాగాన్ని నడిపించేది అధికారపక్షమైతే నడిపేది మాత్రం సీస్ నుండి అటెండర్ స్థాయివరకు ఉన్న ఉద్యోగులు. ప్రభుత్వ పెద్దలది, ఉద్యోగులది విడదీయరాని వివాహ బంధం లాంటి అనుభందం. అధికారం కోసం అర్రులు చాస్తున్న రాజకీయ పార్టీలు ఉద్యోగులు, వారి కుటుంబాలు పెద్ద ఓటు బ్యాంకులా గుర్తించి వారికి తా యిలాలు విసరటం, ఉద్యోగులు కూడా ఒత్తిడి పెంచటం పరిపాటి అయ్యిపోయింది. వేలంపాటలో పోటీ పడ్డట్టు %ూ=జ%, ఫిట్మెంట్, %ణూ, ఎ=ూ% అంటూ పెంచుకొంటూ పోవడం, అధికారం చేజిక్కించుకొన్నాక అమలు చేయలేక చతికిల పడటం చూస్తూనే ఉన్నాం. వాస్తవంగా చూస్తే ఏపీలో జీతాలు సెంట్రల్ గవర్నమెంట్ కన్నా, అనేక రాష్ట్ర ప్రభుత్వాలకన్నా చాలా ఎక్కువ. రాష్ట్రప్రభుత్వ రాబడి భారీగా పెరిగితేగాని ఇప్పటి జీతాలే ఇచ్చే పరిస్థితి లేదు. ఉద్యోగ సంఘాలను కాంఫిడెన్స్ లోనికి తీసుకొని, వాస్తవ పరిస్థితులు వివరించి, రాష్ట్ర జీడీపీ పెరుగుదలలో ఉద్యోగుల పాత్ర గురించి వివరించి, ఉద్యోగస్తులను జవాబుదారులను చెయ్యటం, జీతాల పెరుగుదలను రాష్ట్ర జీడీపీ పెరుగుదలతో ముడిపెట్టటం చేయవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది. వాస్తవాలు గుర్తించకుండా వాగ్దానాలు చేయటం, వాటిని అమలు చెయ్యలేక ఉద్యోగులపై చిర్రు బుర్రులాడటం, ఇంకాస్త ముందుకుపోయి వీరు ఎలాగూ మాకు ఓట్లు వెయ్యరు అనడం ఖచ్చితంగా అధికార పార్టీలోని ఫ్రస్ట్రేషన్ బయట పెట్టింది. పాలకపక్షంలో ఎవరున్నా పరిధులు మరచి వాగ్దానాలు చేయడం, తరువాత తల బొప్పికట్టించుకోవడం మానుకోవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది. ఉద్యోగులు 10 లక్షల మంది ఉంటె, వారి తల్లితండ్రులు, అత్తమామలు , మందీమార్బలం అంత కలిపి 40 లక్షలు, అంటే ఏపీలోని 10



శాతం ఓటర్లు అన్నమాట. ఇది ఒకవిధంగా ఎన్నికల ఫలితాలను తారుమారుచేసే సంఖ్య. ఇందులో 1.5 లక్షల ఉద్యోగాలు ముఖ్యంగా గ్రామసచివాలయాలు, హెల్త్ డిపార్ట్మెంట్లో వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది కాబట్టి , వారి కుటుంబాలు కలిసి 5 లక్షలమందిలో ఎక్కువ భాగం వైసీపీకి వేసినా తక్కిన 35 లక్షల మంది ఏకపక్షముగా వ్యవహరిస్తే పాలకపక్షానికి కష్టమే. డీబీటీ పొందిన వారు ఎక్కువ భాగం అధికార పార్టీ కొమ్ముకాస్తారు అని బలమైన నమ్మకం. వాస్తవంగా చూస్తే ఈ పథకాలు పొందేవారిలో అనేకమంది అనర్హులు ముఖ్యంగా ఉద్యోగుల బంధువులు ఉన్నారు. వారికి పథకాలు పొందినా కృతజ్ఞత ఉండదు. అలాగని ఉద్యోగులకు చంద్రబాబు అంటే ప్రేమా అంటే అదీ ఉన్నట్టు లేదు. 2014-19 మధ్య రికార్డు స్థాయిలో జీతాలు పెంచినా, అమరావతికి మారిన సందర్భంలో అనేక తాయిలాలు ఇచ్చి కొత్త అల్లుళ్ళు మాదిరి చూసుకొన్నా 2019 ఎన్నికలలో గంపగుత్తగా ప్రతిపక్షానికి ఓట్లు గుద్ది ఇంటికి పంపిన సంగతి తెలియంది కాదు. కాబట్టి ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎవరికి పట్టం కట్టారు, ఎవరిని ఇంటికి పంపాలని కంకణం కట్టుకొన్నారు తెలియాలంటే జూన్ 4న బాక్సులు బద్దలు కొట్టేటంతవరకు ఆగవలసిందే.




# ఆ పార్టీలో ప్రకంపనలు..

## 20 మంది ఎమ్మెల్యేలు జంప్..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ అలాగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపద్యంలో... ఇప్పుడు అందరికన్నా ఫలితాల పైన ఉంది. జూన్ 4వ తేదీన ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా వస్తాయి అనే దానిపై అందరూ చర్చించుకుంటున్నారు.చాలామంది బెట్టింగులు కూడా కాస్తున్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తుందని కొంతమంది... కాదు వైసిపి మరోసారి అధికారాన్ని చేపడుతుందని మరికొంతమంది బెట్టింగ్లు పెడుతున్నారు.ఇలాంటి నేపథ్యంలో వైసిపి పార్టీని ఓ అంశం వెంటాడుతోంది. ఈ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీపార్టీ ఓడిపోతే... ఆ పార్టీ భూస్థాపితం కావడం గ్యారెంటీ అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు కూడా తెలుగుదేశం పార్టీలో చేరే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. దీనికి కారణం జగన్ పనితీరు అని చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి ఐదు సంవత్సరాలకు ఎమ్మెల్యేలను మారుస్తాడనీ... అసలు ఎమ్మెల్యేలను నమ్మబోడని... అలాంటి పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు ఉండటం కష్టమే అంటున్నారు.అయితే... వైసీపీపార్టీ ఓడిపోతే... ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ ఎదుర్కొంటున్న పరిణామాలు చవిచూస్తుందని చెబుతున్నారు. పదవులు అనుభవించిన నేతలు కూడా... పార్టీ మారుతారని స్పష్టం చేస్తున్నారు విశ్లేషకులు. ఇక తెలుగుదేశం పార్టీ పరిస్థితి కూడా ఇలాగే ఉంటుందని అంటున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరోసారి ఓడిపోతే... ఆ పార్టీ ప్రతిపక్ష హెూదాలో కూడా ఉండే ఛాన్స్ ఉండబోదని చెబుతున్నారు.
అందులో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ వైసిపి పార్టీలోకి జంప్ అయ్యే ఛాన్స్ ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. కేవలం ఆ పార్టీకి కార్యకర్తలు మాత్రమే మిగులుతారని... వెల్లడిస్తున్నారు. ఇక మూడవ పార్టీ జనసేన. ఈ పార్టీ ఈసారి అధికారంలోకి రాకపోతే... పార్టీ మొత్తం మూతపడటం గ్యారెంటీ అంటున్నారు. ఎప్పుడు ప్రతిపక్షంలో ఉండేందుకు నేతలు ఎవరు ఒప్పుకోవడం లేదని... సంవత్సరాలు గడిచిన అధికారం రాకపోతే... ఆ పార్టీలో ఉండే పరిస్థితి లేదని అంటున్నారు. కచ్చితంగా అధికారం ఎవరి చేతులు ఉంటే వారి దగ్గరికి జనసేన నేతలు వెళ్తానని చెబుతున్నారు. మొత్తానికి ఈ అసెంబ్లీ ఎన్నికలు... ఈ మూడు పార్టీలకు గండంగా మారాయి.

# జగన్ నీకు సిగ్గుందా..?

## -వైయస్ షర్మిల.



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:
ఏపీలో ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సోదరుడు, సీఎం వైఎస్ జగన్ పై తీవ్ర మాటల దాడి చేసిన పీసీసీ అధ్యక్షురాలు, ఆయన సోదరి వైఎస్ షర్మిల పోలింగ్ తర్వాత శాంతించారు.జగన్ కుటుంబంతో సహా లండన్ వెళ్లిపోవడంతో తాను కూడా కుమారుడు రాజారెడ్డి దగ్గరికి వెళ్లిన షర్మిల... రాజకీయాలపై విమర్శల జోరు కూడా తగ్గించారు. కానీ ఇవాళ ఉన్నట్లుండి తిరిగి జగన్ పై మాటల దాడి ప్రారంభించారు.ఏపీలోని ఏలూరు జిల్లాలోని ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పరీక్షలు పూర్తి కావడంతో సర్టిఫికెట్ల కోసం స్కూలుకు వచ్చింది. అదే సమయంలో సిబ్బంది లేకపోవడంతో వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో తోటి విద్యార్థి ఆమెను బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. అంతే కాదు అతని స్నేహితులు నలుగురు వీడియోలు కూడా తీసి బెదిరింపులు మొదలుపెట్టారు. ఇవి శ్రుతిమించడంతో పోలీసులకు తల్లితండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులుఈ ఘటనపై షర్మిల ఇవాళ స్పందించారు. రాష్ట్రంలో మహిళ భద్రత ఇలా ఉందంటూ ఓ పేపర్ క్లిప్ జోడించి అన్న జగన్ ను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. మాట్లాడితే నా అక్కలు, నా చెల్లెమ్మలు, నా తల్లులు నా అవ్వలు అంటూ జబ్బలు చరిచి, మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు, ఫేక్ ప్రేమలు నటించే ముఖ్యమంత్రి గారు, మన రాష్ట్రంలో, మీ పాలనలో మహిళల భద్రతకు, బ్రతుకులకు పట్టిన పీడా, దేశమంతా చెప్పుకుంటోందని షర్మిల విమర్శించారు.లండన్ వీధుల్లో పొర్లుదండాల మధ్య విహరిస్తున్న మీకు, ఇక్కడి ఆర్తనాదాలు, హాహాకారాలు వినపడవు. రాష్ట్రానికి ఈ అత్యున్నత ర్యాంకులు ఎందులో రావాలో అందులో రావన్నారు. మీరు, మీ మహిళా మంత్రులు, నాయకురాళ్లు సిగ్గుతో తలవంచుకుంటారో, సిగ్గులేకుండా మిన్నకుండిపోతారో ప్రజలు గమనిస్తున్నారని షర్మిల తెలిపారు..

## కుందు, మద్దిలేరు వాగులలో అల్లుకుపోయిన గుర్రపు డెక్క వల్ల

# ప్రమాదం పొంచి ఉంది



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:

సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కుందు .మద్దిలేరు వాగులను పరిశీలించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్సా తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ కుందు. మద్దిలేరు వాగులు వేసవికాలం పూర్తిగా వెండిపోవడం జరుగుతుంది ఆ సమయంలో గుర్రపు డెక్క ఆకులు నది పొడవునా అల్లుకుపోవడం జరుగుతుంది వర్షాకాలం మొదలు కావడంతో ఆ వరద నీటితో వంతెనగండ్లకు పూర్తిగా అడ్డుపడి ఆ వరద నీరు కాలనీలలోకి ఎగదనడం జరుగుతుంది.అంతేకాకుండా ఆ గుర్రపు డెక్క ఆకులు గండ్ల దగ్గర నిలిచి కుళ్ళి విషవాయువులు ఎద జల్లడంతో క్రింద గ్రామాల వారు ఆ నీటిని త్రాగి అంటు రోగాల బారిన పడుతూ ఉంటారు.కనుక సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వెంటనే కుందు .మద్దిలేరు వాగులలో అల్లుకుపోయిన గుర్రపు డెక్క ఆకులను తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా తెలియజేస్తున్నాము.

## బంగాళాఖాతంలో అల్పపీడనం. -రెండ్రోజుల పాటు ఏపీలో వర్షాలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:

బంగాళాఖాతంలో అల్పపీడనం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. శుక్రవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతోందని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 26 తేదీ సాయంత్రానికి అది మరింత బలపడి తుపానుగా మారుతుందని స్పష్టం చేసింది. ఈశాన్యంగా కదులుతూ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారనున్నప్పటికీ దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి ముప్పేమీ లేదని వాతావరణశాఖ స్పష్టం చేసింది. శుక్రవారం నాటికి వాయుగుండంగా మారనున్న బలమైన అల్పపీడనం కారణంగా రాగల రెండు రోజుల్లో కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలతోపాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, సత్యసాయి జిల్లాల్లో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# మహానంది దేవస్థానం

# అక్రమ వసూళ్లపై చర్యలేవి?



ఆంధ్ర ప్రగతి మహానంది మే 24: మహానంది దేవస్థానంలో భక్తుల నుండి టెండర్ దారులు అక్రమ వసూళ్లు చేస్తున్న చర్యలు శూన్యమని విశ్వసనీయ సమాచారం. గత కొన్ని రోజుల నుంచి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని లగేజీ మరియు సెల్ఫోన్ భద్రపరచు సెంటర్లో వద్ద దేవస్థానం వారు నిర్వహించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారని భక్తుల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయం ఆలయ అధికారులకు తెలియజేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గతంలో అయితే టెండర్దారులపై అక్రమ వసూళ్లకు పాల్పడితే భారీగా జరిమానాలు విధించడంతోపాటు టెండర్లను రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేసిన రోజులు ఏమయ్యాయని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల ఉదాసీనత కారణంగా ఆలయానికి వచ్చే భక్తులు ఆలయంలోనికి ప్రవేశించక ముందే నిలువు దోపిడికి గురవుతున్నట్లు భక్తుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతోపాటు గుత్తేదారులు ఇతర వాటిల్లో కూడా దేవస్థానం నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో చర్యలు తీసుకున్న అధికారులు ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని భక్తుల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధిక వసూళ్లపై ఆలయ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా స్పందన లేదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఆలయ అధికారులు గతంలో వ్యవహరించిన విధంగా కఠినంగా వ్యవహరిస్తారా లేదా చేతులెత్తేస్తారా అనేది తేలాల్సి ఉంది. ప్రతిరోజు టెండర్ దారుల వద్ద భక్తులు అధిక వసూళ్లపై వాగ్వివాదానికి దిగుతున్నట్లు తెలుస్తుంది.

## టిడిపి అధ్యక్ష బాధ్యతలు

# నారా లోకేష్ ఇవ్వాలి.!




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24: తెలుగు దేశంలో పార్టీ బాధ్యతలను నారా లోకేష్ కు అప్పగించాలని ఆ పార్టీ లీడర్ బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. దీని ఎక్కువ టైం తీసుకోవద్దని సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేసిన రోజునే జరిగిపోవాలని అన్నారు.మూడు వేల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి పార్టీ పటిష్టానికి శ్రమించిన లోకేష్ కంటే అర్హుడు ఎవరని ప్రశ్నించారు. తాను చెబుతున్నది రిక్వస్ట్ కాదని డిమాండ్ అని అన్నారు.

విజయవాడలో ప్రెస్మీట్ పెట్టిన టీడీపీ లీడర్ బుద్ద వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు దేశం పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర అన్ని వర్గాల మద్దతు లోకేష్కు ఉందని... చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు పార్టీని సమర్థంగా నడిపారన్నారు బుద్ద. ఈ ఎన్నికల్లో కచ్చితంగా టీడీపీతో కూటమి అధికారం చేపడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అందులో సందేహం లేదన్నారు బుద్ద వెంకన్న.

కూటమి అధికారంలోకి వస్తే కచ్చితంగా లోకేష్ కు మంత్రి పదవి వస్తుందని అంతకంటే ముందు ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించాలని డిమాండ్ చేశారు బుద్ద వెంకన్న. ఇన్ని రోజులు పార్టీకి సేవలు అందించిన ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నకి వేరే విధంగా న్యాయం చేయాలని అన్నారు. ఈ మార్పు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చేపట్టాలని అన్నారు.కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్న బుద్ద వెంకన్న... అమరావతిలోనే చంద్రబాబు సీఎంగా ప్రమాణం చేస్తారు అన్నారు. చంద్రబాబు ఒక్కరే ఇప్పటి వరకు ఒంటి చేత్తో పార్టీని లాక్కొస్తున్నారని ఇప్పుడు లోకేష్, బ్రహ్మణి, భువనేశ్వరి తోడయ్యారన్నారు. మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుంది అంటే అందులో వీరి అందరి పాత్ర ఉందని అభిప్రాయపడ్డారు. 130 స్థానాలకుపైగా కూటమి గెలుస్తుందని అంచనా వేశారు. చంద్రబాబు నాయుడు ఆత్మకథ రాసుకుంటే అందులో తనకూ ఓ పేజీ కచ్చితంగా ఉండుదన్నారు బుద్ద వెంకన్న. 2019 నుంతి పార్టీ కోసం చాలా కష్టపడ్డానన్నారు. రాజకీయ నాయకుడి పాదాలకు రక్తంతో అభిషేకం చేసిన చరిత్ర ఎవరికీ లేదని తాను పని చేశాను అన్నారు. అందుకే లోకేష్ కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. చంద్రబాబు దగ్గర తనకు మాట్లాడే చనువు ఉందన్న బుద్దా... లోకేష్కు పదవీ బాధ్యతలు అప్పగిస్తే మరో 30 ఏళ్లు పార్టీ భవిష్యత్కు డోకా ఉండదన్నారు.

## మన రాష్ట్రం మానవ అక్రమ రవాణా కేంద్రంగా మారడం ఆందోళనకరం: చంద్రబాబు



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరుతో యువతకు వల వేసి కాంబోడియాకు మానవ అక్రమ రవాణా చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ వ్యవహారంపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. ఆంధ్రప్రదేశ్ మానవ అక్రమ రవాణా కేంద్రంగా మారడం అత్యంత ఆందోళనకరం అని పేర్కొన్నారు. కాంబోడియా, భారత్ మధ్య ఈ అక్రమ రవాణా రాకెట్ నడుస్తోందని, ఉద్యోగాల పేరిట ఎర వేసి 150 మందికి పైగా యువతను అక్రమ రవాణా చేశారని చంద్రబాబు వివరించారు. వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించారని ఆరోపించారు. మన యువతను మోసం చేస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్న ఏజెంట్ల ఆటకట్టించాలని, ఈ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ను కూడా చంద్రబాబు తన ట్వీట్ లో ట్యాగ్ చేశారు. వీలైనంత త్వరగా బాధితులను కాంబోడియా నుంచి తిరిగి తీసుకువచ్చేందుకు సాయపడాలని జైశంకర్ కు విజ్ఞప్తి చేశారు.

# ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన సన్ రైజర్స్ హైదరాబాద్



ఆంధ్ర ప్రగతి మే 24: పాట్ కమిన్స్ నాయకత్వంలోని సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 17వ సీజన్ లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. రాజస్థాన్ రాయల్స్ తో చెన్నైలో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్ లో సన్ రైజర్స్ 36 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయం తో ఫైనల్ చేరిన సన్ రైజర్స్... ఈ నెల 26న జరిగే టైటిల్ సమరంలో కోల్ కతా నైట్ రైడర్స్ తో తలపడనుంది. ప్లేఆఫ్స్ లో కోల్ కతాతో క్వాలిఫయర్-1లో ఓడిపోయిన సన్ రైజర్స్... ఫైనల్లో ప్రతీకారం తీర్చుకుంటుందా? అనే అంశం ఆసక్తి కలిగిస్తోంది. ఫైనల్ మ్యాచ్ కూడా చెన్నైలోనే జరగనుంది.

ఇక నేటి క్వాలిఫయర్-2 మ్యాచ్ విషయానికొస్తే... చెన్నై ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులు చేసింది.

అనంతరం, లక్ష్యఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 139 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

సన్ రైజర్స్ స్పిన్నర్లు షాబాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ను మలుపుతిప్పారు. కెప్టెన్ పాట్ కమిన్స్ 1, టి.నటరాజన్ 1 వికెట్ తీసి జట్టు విజయంలో తమ వంతు సహకారం అందించారు.

రాజస్థాన్ ఇన్నింగ్స్ లో ధ్రువ్ జురెల్ 56 (నాటౌట్) పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 42 పరుగులు చేశాడు. ఓపెనర్ టామ్ కోహ్లర్ కాడ్మోర్ (10), కెప్టెన్ సంజు శాంసన్ (10), రియాన్ పరాగ్ (6), రవిచంద్రన్ అశ్విన్ (0), షిమ్రోన్ హెట్మెయర్ (4), రోమాన్ పావెల్ (6) విఫలమయ్యారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



ఆంధ్ర ప్రగతి వెలుగోడు మే 24:
ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా మండలకేంద్రమైన వెలుగోడు లోని అయపురెడ్డి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై మద్దయ్య స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు బళ్ళాని వేంకట సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, భజన మండలి అధ్యక్షులు తెలుగు నాగలక్ష్మమ్మ, జ్యోత్స్న, సాలమ్మ, అంజనమ్మ, వెంకటేశ్వర్లు,రాజు, శివుడు, ఆంజనేయులు, భరత్ , బి.రాము, నాగేశ్వరరావు, లక్ష్మీ నారాయణ, రమణయ్య, మురళీ కృష్ణ, నాగార్జున, సంజీవరాయుడు, యం. సుబ్రమణ్యం వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా ఉదయం సుదర్శన మహా మృత్యుంజయ హెూమం, మహాబలి పూర్ణాహుతి, 108 కేజీల పులిహోరతో స్వామి వారికి తిరుప్పావడ సేవ, సాయంత్రం 5గంటలకు శ్రీనివాస కళ్యాణం, తదనంతరం భక్తులందరికీ మహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బళ్ళారి వేంకట సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు.

# ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24: నంద్యాల పట్టణం శ్రీనివాస్ నగర్ మున్సిపల్ పార్క్ నందు గల ఆయుష్ యోగ కేంద్రం నందు మే నెల 27వ తేదీ నుండి ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడునని నిర్వహకులు శ్రీ ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు.

రెండు బ్యాచ్లుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 5:20 నిమిషాల నుండి 6:30 వరకు మొదటి బ్యాచ్ 6:30 నుండి 7:45 వరకు రెండవ బ్యాచ్కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ కాలం లో ఆసనములు, ప్రాణాయామం, ఎక్సర్ సైజులు, క్రియలు, ధ్యానం నేర్పబడునని తెలుపుతూ, నడుము నొప్పి, ఉబకాయం, బీపీ షుగర్,థైరాయిడ్, పిసిఒడి, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఎసిడిటి, మలబద్దకం ఇలా అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్య పరీక్షలు చేపించి, వారి సమస్యలు తొలగించుటకు గ్రూపులవారీగా చేసి వారికీ తగ్గ ఆసనాలు క్రియలు ప్రాణాయామం నేర్పబడునని, శిక్షణ అనంతరం మరల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగును. క్రింద కూర్చొలేని వారికీ బల్లలు ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఎటువంటి లాభపేక్ష లేకుండా యోగా అనంతరం ప్రతిరోజూ ఉదయం కూరగాయల రసం మరియు 20రకాలతో కూడిన పండ్లు, కూరగాయలు, మొలకత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్ తో అమృత ఆహారం మరియు సాయంత్రం 7.30 కి 10రకాల సీజనల్ ఫ్రూట్స్ ఇవ్వబడునని తెలిపారు కావున స్త్రీ పురుషులు అందరు కుటుంబ సమేతంగా హాజరు కాగలరని తెలిపారు.వివరములకు మరియు పేరు నమోదు చేసుకొనుటకు 9989983673 ఖండే ఆనంద్ గురూజీ కు తెలుపగలరు.

# రాయలసీమ సమాజం జాగృతం అవ్వాలి

## ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:
విద్యుత్ నియంత్రణ కమీషన్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం నాడు కర్నూలులో చేపట్టడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో శుక్రవారం పత్రికా ప్రకటనను బొజ్జా విడుదల చెసారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ కార్యాలయాన్ని కర్నూలు లోనే ఏర్పాటు చేయాలని సమితి డిమాండ్ చేసిన విషయాన్ని దశరథరామిరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత హడావిడిగా విద్యుత్ నియంత్రణ కార్యాలయ ప్రారంభోత్సవం చేపట్టడం ఎందుకు అని కోస్తాంధ్ర నాయకులు ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది అని బొజ్జా పేర్కొన్నారు. “ఇంత హడావిడి ఎందుకు” అనే ప్రశ్న లేవనెత్తడం, విద్యుత్ నియంత్రణ కార్యాలయాన్ని కూడా విజయవాడకు తరలించాలన్న వారి దుర్బుద్ధికి నిదర్శనం అని ఆయన తీవ్రంగా స్పందించారు. 10 సంవత్సరాల పాటు రాజధాని హైదరాబాదులోనే కొనసాగించే అవకాశం ఉన్న రాజధాని విజయవాడ కేంద్రంగా తరలించినప్పుడు కోస్తాంధ్ర నాయకులు “ఇంత హడావిడిగా” తరలింపు ఎందుకు అని ప్రశ్నించలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని లేదా హైకోర్టు కర్నూలులో ఏర్పాటు చేయాల్సి ఉంటే రాజధాని తరలించిన పాలకులు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా హైకోర్టును విజయవాడలో తరలించిన సందర్భంలో ఈ కోస్తాంధ్ర నాయకుల గొంతులు ఎందుకు మూగపోయాయని ఆయన ప్రశ్నించారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా నూతనంగా ఏర్పడే ప్రభుత్వం హైకోర్టును, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటుకు విధానపరమైన నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కర్నూలును సీడ్ హబ్ గా అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, విత్తన ధృవీకరణ సంస్థ ప్రధాన కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సార్వత్రిక ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు మద్దతు తెలిపిన రాయలసీమ సమాజం, ఇక రాజకీయాలకు అతీతంగా రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జాగృతం కావాలని ఆయన కోరారు. రాయలసీమ అభివృద్ధి అంశాలపై నిశితమైన దృష్టిని సారించాలని, ఆ దిశగా పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రాయలసీమ ప్రజలకు బొజ్జా విజ్ఞప్తి చేసారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి.

### -పారదర్శకంగా 813 మంది కౌంటింగ్ పర్సనల్స్ నియామకం.

### -జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 24:
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి సంబంధించి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి కౌంటింగ్ పర్సనల్స్ 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి భారత ఎన్నికల కమీషన్ సూచించిన ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామన్నారు. కౌంటింగ్ కోసం 813 మంది కౌంటింగ్ సిబ్బందిని సీపిఎంఎస్ సాఫ్ట్ వేర్ లో ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ, డోన్, నందికొట్కూరు, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం దాసు,కామేశ్వరావు, ఎన్ఐసి నెట్వర్క్ ఇంజనీర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా 3,20,000/- రూ”ల విలువ గల బాణసంచా విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్టు.

### -వారి వద్ద నుండి 74 బాక్సులను స్వాధీనం. -వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చలపతి





ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:
నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వి చలపతి కి రాబడిన సమాచారం మేరకు నంద్యాల పట్టణంలోని బంగారు అంగళ్ల వీధి మరియు కల్పన సెంటర్ వీధులలో ఫ్యాన్సీ స్టోర్ మాటున అక్రమంగా బాణసంచా (క్రాకర్స్) టపాకాయలు మొదలగునవి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ చలపతి ,సబ్ ఇన్స్పెక్టర్ అంకన్న వారి సిబ్బంది సహాయంతో దాడులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 74 బాక్సులలో టపాకాయలు గుర్తించడం జరిగింది వాటి విలువ సుమారు 3,20,000/-రూపాయలు ఉండొచ్చని అంచనా అనంతరం బాణసంచా అక్రమంగా అమ్ముతున్న వ్యక్తులను టపాకాయలు క్రాకర్స్ మొదలగు బాక్సులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# ఖరీఫ్ 2024 కు సంసిద్ధత సమావేశం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24: నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు ఆధ్వర్యంలో ఖరీఫ్ 2024 కి గాను వ్యవసాయ విస్తరణ అధికారులను మరియు గ్రామ స్థాయిలో ని గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యాన సహాయకులు ఖరీఫ్ 2024 కి సంసిద్ధత మరియు కార్యచరణల పై సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నంద్యాల మండలానికి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగాలు 320 క్వింటాల్లు మరియు 4 క్వింటాల్లు పిల్లిపెసర మంజూరు చేశారని వాటిని ఆర్ బి కే ల వారీగా మంజూరు చేశామని రైతులకు వెంటనే పంపిణీ చేయాలని తెలియజేసారు. అలాగే 12 యూనిట్ ల బిపిటి 5204 రకం వరి ఫౌండేషన్ విత్తనాలను గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం క్రింద ఇవ్వడం జరిగినది వీనిని కూడా ఆర్ బి కే ల వారీగా మంజూరు చేశామన్నారు. ఈ ఖరీఫ్ కాలానికి 7468 హెక్టార్లు సాధారణ విస్తీర్ణము లో వరి, మొక్కజొన్న, కంది, మినుము, ప్రత్తి, మరియు ఇతర పంటలు సాగుచేస్తారని, కాగా ఈ పంటలకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులకు ఆర్ బి కే ల ద్వారా ఎరువులు అందించాలని తెలియజేసారు. అలాగే పంట నమోదు ప్రక్రియ చాలా జాగ్రత్తగా చేపట్టాలి అని తెలియజేసారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద గట్టి పందోబస్తు ఏర్పాట్లు

### -ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశాల పరిశీలన.

### -వివిధ అసెంబ్లీ, పార్లమెంట్ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన గార్డ్ సిబ్బందిని ఆకస్మిక తనిఖీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆర్ జి ఎం, శాంతిరాం ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూముల వద్ద ఉన్న గార్డు సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరియు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన కంట్రోల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.అనంతరం జూన్ 4వ తారీఖున ఎన్నికల కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు వారి ఏజెంట్లు కౌంటింగ్ సెంటర్ కు రానున్న సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించి, పార్కింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు గురించి హాలో సూచనలు సలహాలు ఇచ్చారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున అభ్యర్థులు మరియు ఏజెంట్లు మినహా ఇతరులు ఎవరు కూడా కౌంటింగ్ కేంద్రాల వద్దకు రాకూడదని,కౌంటింగ్ కేంద్రాల వద్ద అనుమానాస్పదంగా ఎవరు కనిపించిన పోలీసు వారికి సమాచారం అందించాలని, మరియు ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు మరియు బాణాసంచా కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని ,ప్రజలందరూ వివాదాలకు అల్లర్లకు దూరంగా ఉండాలని, అందరూ స్నేహపూర్వకంగా సోదర భావంతో ప్రశాంతంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్,డిఎస్పి వై .శ్రీనివాస రెడ్డి, నంద్యాల డిఎస్పి ఎన్ రవీంద్రనాథ్ రెడ్డి గారు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, మరియు ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, నల్లప్ప ,చంద్రబాబు, ఇస్మాయిల్, శివకుమార్ రెడ్డి ,దస్తగిరి బాబు, హనుమంత నాయక్ పాల్గొన్నారు.

# రౌండ్ల వారి ఓట్ల వివరాలు జాగ్రత్తగా నమోదు చేయండి.

### -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 24:
సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ కు సంబంధించి ఎన్నికల ఫలితాల రౌండ్ల వారి ఓట్ల వివరాలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ కు సంబంధించి జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి ఆన్లైన్ ఎంట్రీ డాటా పై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు సంబంధించి రౌండ్ల వారి ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు **results.eci.gov.in** వెబ్సైట్ నందు , **Voter Helpline App** నందు, **Election Trends Tv** నందు తెలుసుకునేందుకు వీలుగా జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ పొందుతున్న కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులను ఆదేశించారు. ఈ డాటా ఎంట్రీ వలన ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంటుందన్నారు. అదేవిధంగా డాటా ఎంట్రీ చేసే సమయంలో కంప్యూటర్ సహాయకులు ఓట్ల లెక్కింపు వివరాలను , అభ్యర్థులకు ఏ రౌండ్ లో ఎన్ని ఓట్లు వచ్చాయనే వివరాలను కూడ చాలా జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ పొందుతున్న సిబ్బంది సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి పద్మజ, మున్సిపల్ ఇంజనీర్ మధు కుమార్, అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులు పాల్గొన్నారు.

# సీతారామపురం గ్రామము లో పోలీసు కవాతు నిర్వహణ.

### -నంద్యాల రూరల్ సర్కిల్ పోలీస్ అధికారులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24: నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల డిఎస్పి ఏ న్.రవీంద్రనాథ్ రెడ్డి సూచనలతో నంద్యాల రూరల్ పరిధిలో ని సీతారామపురం గ్రామము లో పోలీస్ అధికారులు వారి సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల రూరల్ సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని, నేడు వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని,ఎన్నికలలో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు ,క్రాకర్స్ కాల్చడానికి అనుమతి లేదని, ఉండేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల రూరల్ పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున, గోస్పాడు ఎస్సై నాగార్జున రెడ్డి , స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# సూర్యకేంద్ర సిద్ధాంతకర్త నికోలాస్ కోపర్నికస్ సేవలు చిరస్మరణీయం.

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ మే 24:
డోన్ పట్టణంలో సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో సూర్యకేంద్ర సిద్ధాంతకర్త శ్రీ నికోలాస్ కోపర్నికస్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..శ్రీ నికోలాస్ కోపర్నికస్ ఫిబ్రవరి 19 -1473 జన్మించారు. మధ్యయుగానికి చెందిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త. శాస్త్రీయంగా సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని నిరూపిస్తూ సిద్ధాంతీకరించాడు. సూర్యకేంద్ర సిద్ధాంతాల నమూనాలను, సిద్ధాంతాలను, ప్రతిపాదించారు. గ్రహాలకదలికలు ఆధారముగా గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదట నిరూపించింది ఇతనే.భూమి తన అక్షము పైనే తిరుగుతుందని అందువాల్లే రాత్రి పగలూ ఏర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ, పరిభ్రమణాల వల్లే శీతోష్ణ స్థితులు, ఋతువులు మారుతున్నాయని గ్రహించి తెలియజేశారు.అప్పట్లో ఇతని పరిశోధనలని వ్యతిరేకించారు. అయిన వెనుకంజ వెయ్యకుండా పరిశోధనలు ఆపకుండ చివరి వరకు పరిశోధనలు చేసిన మహనీయులు కోపర్నికస్. 1543 మే 24 న కోపర్నికస్ కన్ను మూశాడు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ శాస్త్రవేత్తలను అనుసరించి మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్ నిర్వహణ

### -సరైన ధ్రువపత్రాలు లేని 25 వాహనాలు స్వాధీనం.

-వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చలపతి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు, నంద్యాల డి.ఎస్.పి రవీంద్రనాథ్ రెడ్డి సూచనలతో నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చలపతి ఆధ్వర్యంలో 24 వ తేది శుక్రవారం నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిజన పేట లో కార్డన్ సర్చ్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ చలపతి మాట్లాడుతూ.. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, టపాసులు కాల్చడం, ఊరేగింపులు పూర్తిగా నిషేదించటమైనది, కనుక అనుమతి లేకుండా అటువంటి చర్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని, సాధారణ ఎన్నికలు-2024 ఎన్నికల సందర్భంగా రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచి మరియు వారిని బైండవర్ కూడా చేయించటమైనది అని, కనుక బైండవర్ అయిన వ్యక్తులు ఏదైనా నేరంకు పాల్పడితే, సదరు నేరంపై బైండవర్ కేసులో సూరిటీ ఇచ్చిన మొత్తం చెల్లించవల్సి రావడమే కాకుండా, నాన్ బెయిలబుల్ కేసుల నమోదుతో పాటు జిల్లా బహిష్కరణ కూడా చేసే అవకాశం ఉన్నదని, ఎలెక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు, జూన్-4 వరకి 144 సి ఆర్ పి సి సెక్షన్ అమలులో ఉంటుందని, కావున ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడిన అటువంటి వారిపై పై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని, టౌన్ పరిసర ప్రాంతాల్లో స్థానికేతరులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎన్నికల ఫలితముల తర్వాత అందరూ సామరస్యంగా కలిసి మెలిసి ఉంటూ, ప్రజా శాంతికి భంగం కలగకుండా చూడాలని, ఎవరైనా వారి ప్రవర్తన వలన ప్రజా శాంతికి భంగం కలిగిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని, పైన తెలిపిన సూచనలు పాటించని వారిపై భారతీయ శిక్షాస్మృతి ప్రజాప్రాతినిధ్య చట్టం లలో పేర్కొనబడిన వివిధ సెక్షన్ల మేరకు కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, కావున ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాల గురించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అల్లర్లు, గొడవలు జరుగకుండా పోలీసులకు సహకరించవలెనని కోరారు.

# డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించండి.

### -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 24:
ఈ నెల 25వ తేదీ నిర్వహించనున్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ పరీక్షలపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ ఉద్యోగాల భర్తీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, మున్సిపల్ టౌన్ హాల్ ఎదురుగా (ఆపోజిట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్), శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, (అటానమస్) ఎస్బిఐ కాలనీ చివర, గుడ్ షెఫర్డ్ స్కూల్ రోడ్డు, ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, అయ్యలూరు మెట్ట... మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 605 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు ఉదయం. 7.30. ని. ల నుండి 8.15. ని.ల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ గా 8.30. పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. ఆపై వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రం లోకి అనుమతించమని జెసి తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 9 గంటల నుండి 11.30. ని. ల వరకు నిర్వహించపడతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వం చేజారీ చేయబడిన ఒరిజినల్ ఐ.డి. కార్డ్ తీసుకురావలెను. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్స్ కానీ ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ అనుమతించబడవు. పరీక్షలు నిర్వహించే యంత్రాంగం ఎవరు కూడా సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకుపోకూడదని, చాలా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, మెడికల్ కిట్ క్యాంపు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలను చేరుకోవడానికి ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, ఏపీపీఎస్సీ ఎగ్జామ్స్ అబ్జర్వర్స్ ఎస్ ఎన్ షరీఫ్.,అసిస్టెంట్ సెక్రటరీ, పి. డిల్లేశ్వరరావు., సెక్షన్ ఆఫీసర్, లైజన్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్డెంట్, పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ మరియు ఆర్టీసీ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# ఆదివారం కళారాధన వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24 :
కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణలో నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ సంయుక్త సహకారంతో గత నెల రోజులుగా స్థానిక కే ఎన్ ఎం పురపాలక పాఠశాల ఆవరణలో, ఉత్సాహపూరిత వాతావరణం లో జరుగుతున్న 23వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం ఆదివారం సాయంత్రం మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు.
25 మంది కోచ్ లతో 400 మంది బాల బాలికలు, యువతీ యువకులు ఈ శిబిరంలో చిత్రలేఖనం, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, వ్యర్థాలతో అర్థవంతమైన వస్తువుల తయారీ, శాస్త్రీయ, ఆధునిక నృత్యం, శాస్త్రీయ, లలిత సంగీతం, వాద్య సంగీతం, చదరంగం, కరాటే, టైక్వాండో, మేకప్ , తెలుగు పద్యాలు, సంస్కృత శ్లోకాలు వంటి అంశాలలో శిక్షణ పొందారు. శిక్షణ పొందిన బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. కళాభిమానులందరూ పాల్గొనాలని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదరావు, డాక్టర్ రవి కృష్ణ ,క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ ఆహ్వానిస్తున్నారు.